9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18


రాజధాని వార్తలు
వార పత్రికకు
కాకినాడ, వైజాగ్‌లలో విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం: 9440662699
Email : Info@rajadhanivartalu.com


# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 13, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక డిసెంబర్ సోమవారం 18- ఆదివారం 24, 2017

# ప్రపంచ రాజధానులకు రోల్‌మోడల్‌గా నిర్మిస్తాం



## వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**రాజధాని,ప్రతినిధి, విజయవాడ :** అమరావతి రాజధాని ప్రపంచ రాజధానులకు రోల్‌మోడల్‌గా నిర్మించడానికి రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఇచ్చిన సలహాలు, సూచనలను రాజధాని నిర్మాణంలో పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు.

విజయవాడ గేట్‌వే హోటల్‌లో అమరావతి డీప్ డ్రైవ్ వర్క్‌షాప్ రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి జి.ఐ.ఎస్ వెబ్‌సైట్‌ను, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ సిస్టం (బీపాస్), అన్‌లైన్‌లో బ్లాక్ చైన్ టెక్నాలజీ ఉపయోగించి పత్రాలు విడుదల చేసే సాంకేతికతను, భూ రికార్డుల భద్రత కోసం ఉపయోగించే సాంకేతిక పద్దతులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం రెండు రోజుల వర్క్‌షాప్‌లో అమరావతి రాజధాని నిర్మాణానికి 75 ప్యానల్ డిస్కషన్స్ ద్వారా 1400 మంది డెలిగేట్స్ ఇచ్చిన సూచనలు, సలహాలను ముఖ్యమంత్రికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలెడ్జ్ ఎకానమీ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా మార్పు సాధ్యం అవుతుందనే నమ్మకంతో 1995 వ సంవత్సరంలోనే దీనికి ప్రాముఖ్యత కల్పించానన్నారు. హైదరాబాద్‌ని నాలెడ్జ్ ఎకనామిక్‌గా చేయడానికి హైటెక్ సిటీని నిర్మించానని, పి.పి.పి (పబ్లిక్, ప్రైవేట్, పార్టిసిపేషన్ మోడల్) ను తీసుకువచ్చానన్నారు. ఢిల్లీలో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌తో 10 నిమిషాలు సమావేశానికి అవకాశం ఇచ్చారని, దానిని నాకు గల విజన్ మేరకు సమావేశంలో 45 నిమిషాల పాటు వివిధ అంశాల వివరించే అవకాశం పెంచటం జరిగిందన్నారు. ఆ సమావేశంలో బిల్‌గేట్స్ ఇచ్చిన హామీ మేరకు సియాటెల్

- మిగతా 3 లో

# ప్రభుత్వ భూములు ఎవరి సొత్తుకాదు



ఐవైఆర్. కృష్ణారావు,
నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ
మొదటి ప్రధాన కార్యదర్శి
(జూన్ 2014- జనవరి 2016)

ప్రభుత్వం, రాజకీయనేతల తోడ్పాటుంటే ప్రభుత్వ భూమిని సులభంగా తీసుకోవచ్చు. సహాజ సిద్ధగా భూమిని పోందటానికి ఒకింత ఓర్పు, పెద్దల అండదండలు ఉంటే చాలు పక్కాప్రణాలికతో ప్రభుత్వ భూమిని పొందవచ్చు. కొత్తగా ప్రభుత్వం ఏర్పడినా, రాజకీయనాయుకులు మారినప్పటికీ ప్రభుత్వ భూములను పరిరక్షించట్లేదు. రెవెన్యూ రికార్డులను సరిగ్గా భద్రపరచలేకపోవటం వాటిపై సరైన నిఘా లేకపోవటంతో అక్రమంగా భూమిని వ్యాపారస్తులు ప్రభుత్వం నుండి కొలగొడుతున్నారు. ఎలా అంటే ఒక డొల్ల కంపెనీ స్థాపించి అనుభవం ఉన్న చార్టెడ్ ఎకౌంటెంట్‌తో ప్రాజెక్టు రిపోర్టు వ్రాయించి ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పి అతి తక్కువ ధరకు భూమిని కాజేస్తున్నారు. దాదాపు ఒక కోటి ధర ఉన్న భూమిని పదిలక్షలకో లేక లక్షకో ప్రభుత్వం నుంచి తీసుకుంటున్నారు. కంపెనీ వనరులను పెంచుకోవాలని ఉద్యోగాలు ఇస్తున్నామని ప్రభుత్వానికి నచ్చజెప్పి ఈ భూమి పై లోను తీసుకోనే వెసులుబాటును ప్రభుత్వం నుండి పొందుతున్నారు. ఆ తరువాత ఇదే భూమిని మార్కెట్ ధరకు తాకట్టు పెట్టి రుణాన్ని తీసుకుంటున్నారు. కాబట్టి రూ.5 కోట్లతో దాదాపు రూ.50 కోట్లు విలువ గల భూమిని ప్రభుత్వం నుండి పొంది, దానిపై రూ.50 కోట్ల రుణాలని తీసుకుంటున్నారు. రూ.10 కోట్లు లంచాలిచ్చినా (అధికారులకు, రాజకీయ నాయకులకు) ఏ మాత్రం చింతన లేకుండా బ్యాంకు రుణం తీసుకోగల్గుతున్నారు. ఒక వేళ తీసుకున్న రుణం వ్యాపారస్థుడు చెల్లించలేక పోతే బ్యాంకు ఆ స్థలాన్ని వేలంలో అమ్మేస్తుంది. దీంతో రెండు నష్టాలు, ఒకటి వ్యాపారస్థుడు చెప్పిన సంస్థ రావట్లేదు. రెండు ప్రభుత్వం దగ్గర ఉన్న భూమి రోజురోజుకు తగ్గిపోతున్నది. అధికారుల అండదండలతో వ్యాపారస్థులు ఇలాంటి పెద్ద మోసాలు చేస్తున్నారు.

నేను సి.సి.ఎల్.ఎ. కమిషనర్‌గా, ఆ తరువాత సి.ఎస్. ఉన్నప్పుడు ఏ రేటైతే భూమిని వ్యాపారస్థునికిచ్చామో అదే రేటు పై రుణం మంజూరు చేయవలసిందని కృషి చేశాను. ఫలితం మాత్రం శూన్యం. ఎందుకంటే వారు బలవంతులు. ప్రభుత్వంలో ఉన్న నాయకులపై లేక నాయకులతో కలసి ఉండి స్వప్రయోజనార్థం ఇలాగా చేస్తున్నారు. మరొక మోసమేమంటే ప్రభుత్వ భూముల రికార్డులను తారుమారు చేస్తున్నారు. వ్యాపారస్థులు రెవెన్యూ అధికారుల ప్రమేయంలోకలసి రికార్డులు మార్చి ప్రైవేటు భూములుగా బదలాయింపులు చేస్తున్నారు. ఒక వేళ ప్రభుత్వం సహకరించకపోతే కొత్త ప్రభుత్వం వచ్చే వరకు ఓపికగా ఉండి ఆ తరువాత రికార్డులన్నీ మార్చేస్తున్నారు.

ఉదాహరణకు విశాఖపట్నంలోని దాస్ పల్లా హిల్స్, హైదరాబాద్‌లోని మియాపూర్ భూములు. వీటి టైటిల్స్ డీడ్స్‌లను మార్చటం డబ్బున్న వారికి, ఓపిగ్గా ప్రయత్నించే వారికి మాత్రమే సాధ్యం. ఎవరైనా నిజాయితీ గల అధికారి వస్తే తనని అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయడమో, అతను వెళ్లే వరకు వేచి వుండి ఆ తరువాత తమ పని చేసుకుంటున్నారు. ల్యాండ్ రెవెన్యూ కమిషనరేట్‌లో ఒక కమిషనర్ అపిల్స్ పోస్ట్ ఉంది. సాధారణంగా అత్యంత అవినీతి పరుడైన అధికారిని అక్కడ నియమిస్తారు. ఏ ప్రభుత్వ భూమి తగాదా అయినా, విని పరిష్కరించే ఈ కమిషనర్ సాధారణంగా ప్రభుత్వానికి పెద్దలకు అనుకూలంగానే తీర్పు ఇస్తారు. ఇలా ప్రభుత్వ భూమి అన్యాకాంతమవుతున్నది. త్వరలోనే ప్రభుత్వ భూమి లేకుండా పోయే ప్రమాదం పొంచి ఉంది.ఎలాగూ ఇప్పుడు ప్రభుత్వ భూములు పరిరక్షించే పరిస్థితి లేదు కాబట్టి ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర ఉన్న భూమిని మార్కెట్ రేటుకు అమ్మేసి ఒక ఫండ్స్‌ను ఏర్పాటు చేసుకుని అవసరమైనప్పుడు భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయటం మంచిది.

## ఈవారం రాజధాని

- భవిషత్తులో రాజధాని పురపాలక సేవల నిర్వహణకు అమరావతి సిటీ కౌన్సిల్ ఏర్పాటు
- అమరావతిలో కీలక సేవలన్నీ ప్రైవేటుసంస్థలు, సొసైటీలకు నిర్వహణ బాధ్యతలు- సిఆర్‌డిఎ
- రాజధాని ప్రాంతం మంగళగిరిలో నిర్మిస్తున్న వైద్య సంస్థ ఎయిమ్స్‌ను 2020 అక్టోబరు కల్లా పూర్తి చేస్తామన్న కేంద్రం
- త్వరలో సచివాలయంలోకి రానున్న రైల్వే రిజర్వేషన్ సదుపాయం
- అమరావతిలో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైన జపాన్ కంపెనీ మాగ్నమ్
- భూసేకరణకు వ్యతిరేకిస్తున్న రాజధాని రైతులు
- రాజధాని ప్రాంతం మల్కాపురంలో మరనాత ఆలయం ప్రారంభం
- రెండవ వార్షికోత్సవం జరుపుకున్న ఐనవోలు టౌన్ బాప్టిస్టు చర్చీ

# రాహుల్ పట్టాభిషేకం

**ఢిల్లీ:**

నేటి నుంచి కాంగ్రెస్ పార్టీలో నూతన శకం ఆరంభమైంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలను స్వీకరించారు. 19 ఏళ్ల పాటు అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించిన సోనియా గాంధీ ఆ పదవి నుంచి వైదొలిగారు. నెహ్రూ కుటుంబం నుంచి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టిన ఆరో వ్యక్తిగా రాహుల్ నిలిచారు. దిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా రాహుల్ బాధ్యతలను అందుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన ధ్రువీకరణ పత్రాన్ని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం అధ్యక్షుడు రామచంద్రన్ సోనియా సమక్షంలో రాహుల్‌కు అందజేశారు. ఈ వేడుకకు సోనియా కుమార్తె ప్రియాంక గాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రాతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవల జరిగిన పార్టీ సంస్థాగత ఎన్నికల్లో రాహుల్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మాజీ ప్రధాని మన్మోహన్, పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ సహా పలువురు సీనియర్ నేతలు రాహుల్‌ను అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తూ సంతకాలు చేశారు. ఈ వేడుక సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యాలయమంతా పండుగవాతావరణం నెలకొంది. ఆ ప్రాంగణమంతా రాహుల్.. రాహుల్‌నినాదాలతో హోరెత్తిపోయింది. టపాసులు కాలుస్తూ.. మిఠాయిలు పంచుకుంటూ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.




ముస్లిం సోదరులారా ఏకంకండి
వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం.
వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న సమాచారాన్ని మాతో షేర్ చేయండి
- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ సమితి
wakfsoldiers@gmail.com


## ఉషాబాలకృష్ణకు
# అక్కినేని అవార్డు



### నేడు సుప్రీంకోర్టు జడ్జి చలమేశ్వర్ ద్వారా అందచేత

**రాజధాని ప్రతినిధి, రాజు, ఏలూరు :** ఏలూరు నగరానికి చెందిన ఉషాగ్రూప్ సంస్థల అధినేత, విద్యాదాత, ప్రముఖ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఉషా పిక్చర్స్ అధినేత ఉషా బాలకృష్ణకు అంతర్జాతీయ అక్కినేని పురస్కారం లభించింది. ఉత్తమ వ్యాపార వేత్త అవార్డును శనివారం సాయంత్రం 4 గంటలకు వట్లూరు సమీపంలోని శ్రీ కన్వెన్షన్ హాలులో సుప్రీంకోర్టు జడ్జి జాస్తి చలమేశ్వర్ ఈ అవార్డును అందచేయనున్నారు. నిగర్వి, నిరాడంబరులు, వివాదరహితులు, నిత్య కృషీవలుడు అయిన ఉషాబాలకృష్ణకు మరో అంతర్జాతీయ అవార్డు రావడంపట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.


కమీషన్ల వలలో ఏలూరు జిల్లా ఆసుపత్రి 2 లో
సేవే పరమావధిగా డా.భక్తియాదవ్ 3 లో
శాంతాక్లజ్ , క్రిస్మస్ ట్రీ ప్రత్యేకతలు 4 లో



జె.మనోజ్ కుమార్ 9640811333
సాయి గణేష్ ట్రేడర్స్


అడ్రస్సు : యన్.టి.ఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, వెలగపూడి,గుంటూరు జిల్లా, (అమరావతి సచివాలయ ప్రాంతం)-522503.
E mail : sgtvelagapudi@gmail.com

ఓం శ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ & సర్వీసెస్
ఇండ్లు, ఇండ్ల స్థలములు, సి.ఆర్.డి.ఎ. ప్లాట్లు, పొలములు రిజిస్ట్రేషన్ చేయించబడును. మార్టిగేజ్ బాండ్లు చేయించబడును. అఫిడవిట్లు నోటరీలు, అగ్రిమెంట్లు చేయబడును. కంప్యూటర్ వర్క్ చేయబడును. స్టాంపులు అమ్మబడును. అన్ని రకముల దస్తావేజులు వ్రాయబడును, మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ చేయబడును.
అడ్రస్ : రాయపూడి మెయిన్ రోడ్ (అమరావతి), నిమ్మకాయల సెంటర్, గోపి గోపిక రెడిమేడ్స్ ప్రక్కన
ఫోన్ : 95024 24704 , 97052 99487



రాజధాని వార్తలు
కలం

## ప్రభుత్వానికి మానవత్వం అవసరం

ప్రభుత్వాన్ని నడపడం అంటే ఎన్నుకోబడినవారికి సర్వహక్కులూ కల్పిస్తూ, వారికోసం సర్వస్వం ధారపోస్తానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనుకోవడం సరికాదు. వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకుంటారని నమ్మిన వారిని ఎన్నుకున్నారని అని గుర్తుంచుకోవాలి. అన్నింటికన్నా ముఖ్యం ప్రభుత్వం మానవత్వం కలిగి ఉండటం. అటవీశాఖ, గ్రీన్ ట్రిబ్యునల్ అన్నింటినీ బేఖాతరు చేస్తూ మూడు పంటలు పండే భూమిని 33 వేల ఎకరాలు భూమండలంలో ఏ ప్రభుత్వమూ రైతుల నుంచి లాక్కున్న దాఖలాలు లేవు. సామ,దాన,దండోపాయాలతో లాక్కున్న భూములు ఇప్పుడు బంజరు నేలల్లా మారిపోవడంతో రైతన్న ఉస్సూరంటున్నారు. కళ్లముందే పచ్చని పైరుతో అలరారే భూములన్నీ తుప్పలు, ముళ్లపొదలతో నిండిపోయాయి. అలనాడు సర్ ఆర్థర్ కాటన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్యలు ఆనకట్టలు కట్టి బీడు భూములు, బంజరు భూముల్లో పంటలు పండిస్తే, ప్రస్తుతం మన ప్రభుత్వం అందుకు వ్యతిరేక దిశలో ప్రయాణిస్తుంది. భూములురేట్లు పెరుగుతాయని ప్రజలకు డబ్బు ఎరగా చూపి వారి భూమలను నాయకులు కొనుగోలు చేశారు. ఆ దెబ్బతో బ్యాంకులే లేని ఊళ్లలో కూడా అన్నిబ్యాంకులు క్యూలు కట్టాయి. ప్రజలు కూడా వారి భారీ మొత్తాలను బ్యాంకుల్లో జమచేశారు. ఏడాది దాటిన తర్వాత ఇంటిల్లిపాదీ కూర్చొని తినడం , పనీపాటా లేకుండా ఉంటే రేపటి రోజు ఎలా బ్రతుకుతాం అనే ఆలోచనలతో అనేక రోగాల పాలై బ్యాంకుల్లో డబ్బు హారతి కర్పూరంగా కరిగిపోయి, వాస్తవ పరిస్థితులు బయటపడ్డాయి. ఇక్కడ నెలకొన్న అనేక బ్యాంకులు కూడా ప్రస్తుతం అదే నిజాన్ని చెబుతున్నాయి.

రాజధాని ప్రాంతంగా ప్రకటించక ముందు ఈ మండలంలోని 29 గ్రామాల్లో ఎక్కడా కూరగాయ కొట్లులేవు. ఎవరి పొలాల్లో వారే పండించుకునేవారు. లేదంటే పక్కపొలంలో పండిన కూరలను మార్పిడీ చేసుకునేవారు. సీఆర్‌డీఏ పేరుతో ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకున్న ఆరునెలలకు ఇక్కడ కూరగాయ కొట్లు ఏర్పడితే అంతా వింతగా చూశారు. ఇప్పుడు ప్రతీదికొనాల్సి వస్తోంది. ఇదివరలో రూ. 20 ఉండే చక్రకేళీలు ఇప్పుడు రూ. 150కి ఎగసింది. పూలకు, కూరలకు డిమాండు పెరిగింది. కేజీ బంతి పూలు పండుగ రోజుల్లో రూ. 100 పెరుగుతోంది. గులాబీ,చామంతుల సంగతి చెప్పనక్కర్లేదు. దీంతో రైతులకు మేలు కలుగుతుందనుకుంటే పొరపాటే .. దాదాపుగా ఈ ప్రాంతంలోని అన్ని భూములు భూసేకరణ పరిధిలోకి చేరడంతో ఇక్కడ పంటలు పండించే రైతులు లేరు. చిన్న, సన్నకారు రైతులు, రైతుకూలీలకు పూట గడవడం కష్టమయిపోతోంది. భూసేకరణ సమయంలో ఏడాది పొడువునా పనులు కల్పిస్తానని, ఇక్కడి యువతకు నైపుణ్య శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఊదరగొట్టిన ప్రభుత్వ పెద్దలు వాగ్దానాలను గాలికి ఒదిలేసారు. కుటుంబాన్నినడపడం కోసం భర్త ఒక్కరే వ్యవసాయేతర పనులకు వెళ్లవలసి వస్తోంది. నిర్మాణరంగం, ఇతర రంగాల్లో అనుభవం లేకపోవడంతో రైతుకూలీలంతా నానా అగచాట్లకు గురవుతున్నారు. వచ్చిన కూలీతోనే ఇంటిని గడపడం, చదువులు, ఇతరత్రా ఖర్చులు ఉండటంతో రోజురోజుకు వారి పరిస్థితి దిగజారిపోతోంది. దీన్ని తట్టుకోవడానికి వలసకూలీలుగా మారిపోతున్నారు. ఇదివరలో ఈ పరిస్థితి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు మాత్రమే పరిమిత మయ్యింది. ప్రభుత్వం తీసుకున్న దుందుడుకు నిర్ణయం వల్ల పైరుపంటలతో తులదూగే ప్రాంతంలో ప్రస్తుతం వలసలు సాగడం అత్యంత దయనీయం. ఇది చాలదన్నట్లు పెనుమాకలో మరో 400 ఎకరాలను రాజధాని నగర అభివృద్ధికి సేకరిస్తున్నట్లు గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ నోటిఫికేషన్ వెలువరించడం రైతులను ఆగ్రహానికి గురి చేస్తోంది. ఇచ్చిన భూముల్లో నిర్మాణాలు లేకుండా పొలాల్లో పంటలు లేకుండా బీడుగా మార్చి మళ్లీ భూములకోసం వస్తారా అంటూ ఉండవల్లి సీఆర్‌డీఏ వద్ద నిరసన, రోడ్లపై బైటాయింపు జరుపుతున్నారు.

ఆకాశహర్మ్యాలు, పరిశ్రమలు (ఇప్పటివరకు చెప్పుకోదగ్గవేమీ లేవు) నెలకొల్పడమే అభివృద్ధికాదని, ఆకలిలేని రాజ్యమే అసలైన అభివృద్ధని, మనిషికి కడుపునింపేది గుప్పెడు మెతుకులే అని ప్రభుత్వం ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది.


## సింగపూర్ యూనివర్సిటీతో అవగాహనా ఒప్పందం



**రాజధాని ప్రతినిధి,అమరావతి :** పరిపాలనా విధానాల మెరుగుదల-వ్యవస్థల బలోపేతం, మెరుగైన ఫలి తాలు, ఇండిపెండెంట్ ఆడిట్ ఆఫ్ రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్, కీ ఫెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, మాస్టర్ ప్లాన్ ఆన్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే మూడు అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దినేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ మధ్య సింగపూర్‌తో అవగాహనా ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్,సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ డీన్ ప్రొపెసర్ కిషోర్ మహబూబాని, ఇతర ప్రతినిధుల మధ్య ఈ అవగాహనా ఒప్పందం కుదిరింది. ఆర్థిక రంగం, ఇతర అంశాలపై సీనియర్ అధికారులు, ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు ఈవిశ్వవిద్యాలయం ద్వారా జరగనున్నాయి. పెట్టుబడులు విస్తృత స్థాయిలో ఆకర్షించేందుకు కూడా ఈఒప్పందం దోహదపడనుంది. అంతేగాక పబ్లిక్ పాలసీల రూపకల్పనలోను, పరిపాలనలో మోడల్స్,కేస్ స్టడీస్, సెమినార్లు, పరిశోధన, క్షేత్రి సందర్శనలు వంటి వాటికి తోడ్పాటును అందేందుకు అవకాశం కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్ తో పాటు ఆసియాన్(అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఎసియన్ నేషన్) చైనాలలో పెట్టుబడులకు అవకాశాలు, పబ్లిక్ పాలసీల రూపకల్పన, ఆర్థిక పరిస్థితులు వంటి అంశాల్లో సివిల్ సర్వెంట్లు స్టడీకి అడ్వాన్సు ఎగ్జిక్యూటివ్ శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు ఆసియా కాంపిటిటివ్నెస్ ఇనిస్టిట్యూట్య్(ఎసిఐ) ఒక వేదికగా వ్యవహరిస్తుంది. అంతేగాక రాష్ట్రంలో అభివృద్ధి చేసిన ఇండిపెండెంట్ అడిట్ ఆఫ్ ది రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌కీ ఫెర్మామెన్స్ ఇండికేటర్స్‌లో క్వాలిటీ ఎఫెక్టివ్ నెస్ ద్వారా సంబంధిత లబ్దిదారులకు లబ్దికలిగించే విధంగా ప్రోగ్రామ్స్ రూపకల్పనకు ఈఎసిఐ దోహదం చేస్తుంది. స్యూర్యోదయ ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడుల ఆకర్షణకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం,ఎసిఐ,లీ కున్ యూ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ(ఎల్‌కెవైఎస్‌పిపి) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లు పరిశోధన, ఎకనమిక్ కాంపిటిటివ్ నెస్‌కు సంయుక్తగా పనిచేసేందుకు ఈ ఒప్పందం అన్ని విధాలా దోహదపడుతుంది, అలాగే సులభతర వాణిజ్యంలో మెరుగైన ర్యాంకు సాధనకు కూడా ఉపయోగపడుతుంది. ఈ అవగాహన ఒప్పందంలోని వివిధ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకే నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌కు రాష్ట్ర ప్రణాళికాశాఖలోని విజన్ మేనేజిమెంట్ యూనిట్ (విఎంయు), రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖలు నోడలు ఏజెన్సీలుగా అవసరమైన తోడ్పాటును అందిస్తాయి. ఈ అవగాహనా ఒప్పంద కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ డీవ్ ప్రొ. కిశోర్ మహబూబానీల తో పాటు రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి సంజయ్ గుప్త, విజన్ మేనేజిమెంట్ యూనిట్ కన్సల్టెంట్ తులిక అవని సిన్హా,లీ క్యుయాన్ య్యూ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అసోసియేట్ ప్రొపెసర్ ట్యాన్ ఖీ జియాప్ తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల వలలో ఏలూరు జిల్లా ఆసుపత్రి






- ఏలూరులో గుట్టుగా నడుస్తోన్న వైనం
- నాసిరకం బియ్యంతో రోగులకు భోజనం
- జాడలేని అరటిపళ్లు

**రాజధాని ప్రతినిధి, ఎన్.మోహన్, ఏలూరు :** పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచిత భోజన సౌకర్యం కొరకు ప్రభుత్వం నెలకు రూ.5లక్షల వరకు వెచ్చిస్తోంది.రోజుకు 300 నుంచి 350 మంది రోగులకు భోజనం సరఫరా చేస్తున్నట్లు అధికారుల రికార్డులు చెబుతున్నాయి.జనరల్ డైట్‌కు రోజుకి ఒక్కో రోగికి రూ.39, హెచ్‌పిటి డైట్‌కి రూ.59 గా నిర్ణయించి కాంట్రాక్టర్‌కి అనుమతి నిచ్చారు. అయితే సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీ రోగులకు సరఫరా చేసే భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోగులకు అరకొరగానే ఉచిత ఆహారం సరఫరా చేస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.

జనన సురక్ష ,విభాగాలతో పాటు, పలు విభాగాలలో రోగులకు ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేసే జనరల్ డైట్,జెఎస్ఎస్‌కె, టిబి, హెచ్‌పిటి వార్డులలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం సరఫరాలో కాంట్రాక్ట్ ఏజెన్సీ అనేక అవకతవకలకు పాల్పడుతోందనే ఆరోపణలు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగుల నుండి వ్యక్తం అవుతున్నాయి. ఆహార పదార్థాలు సరఫరాలో నాణ్యతా ప్రమాణాలకు కాంట్రాక్ట్ ఎజెన్సీ తిలోధకాలిచ్చి సరఫరా చేసే నాసిరకం ఆహార పదార్థాలు రోగులు తినలేక తమ ఇళ్లనుండి భోజనం తెచ్చి రోగులకు పెట్టాల్సిన పరిస్దితి ఏర్పడిందని రోగుల బంధువుల నుండి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు డైట్ సరఫరా చేసే కాంట్రాక్ట్ ఏజెన్సీకి ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ నిబంధనలు విధించింది. ఆ ప్రకారం రోగులకు డైట్ సరఫరా చేసే సమయాలను నిర్ణయించింది. డైట్ కాంట్రాక్ట్ ఏజెన్సీ తయారు చేసే ఆహారాన్ని ఆసుపత్రి డైటీషియన్ నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి ఆ తరువాత రోగులకు సరఫరా చేయాలి. రోగులకు సరఫరా చేసే ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయకుండా, రోగులకు ఆహారం అందించే సమయంలో ఆహర పరిమాణాలు పరీక్షించకుండా ఆసుపత్రి అధికారులకు కాంట్రాక్ట్ ఏజెన్సీ నెల నెలా ముడుపులు ముట్టజెప్పి అక్రమాలకు పాల్పడుతొందని ఆసుపత్రి సిబ్బందిలోనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. నిర్ణీత సమయానికి రోగులకు ఉచిత ఆహారం అందించకుండా రోగులను ఆకలి ఇక్కట్లకు గురిచేస్తున్నారని, రోగులు ఆరోపిస్తున్నారు.ప్రతి రోజు ఉచిత అన్నం బండి ఎప్పుడు వస్తుందా అని గంటల తరబడి ప్రసూతి, బాలింతల వార్డుల్లో రోగులకు ఎదురు చూపులు తప్పట్లేదు.ఇక చిన్న పిల్లల వార్డుల్లో పిల్లలకు పాలు ఎప్పుడు వస్తాయా? రొట్టెముక్కలు ఎప్పుడు పెడతామా అంటూ నిరీక్షణ నిత్యం ఎదురయ్యే సమస్యగా మారింది.

**ఎన్టీఆర్ వైద్య సేవా రోగులకు మెనూ లేదట:** జిల్లా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఎన్టీఆర్ వైద్య సేవా విభాగంలో చేరిన రోగులకు భోజనం అందడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు.ఈ విభాగంలో రోగులకు ఉదయం పాలు,రొట్టే మాత్రమే సరఫరా చేస్తున్నారని, పాలు రొట్టే ఇచ్చే రోగులకు ఈ విభాగంలో భోజనం ఇవ్వరని భోజన సరఫరా సిబ్బంది చెబుతున్నారని రోగులు వ్యాఖ్యానిస్తున్నారు.వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు కల్పించుకుని ఏలూరుజిల్లా ప్రభుత్వ ఆససుపత్రిలో రోగులకు నాణ్యమైన భోజనం సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీససుకోవాలని రోగులు కోరుతున్నారు.

**డైటీషషియన్ వివరణ :** ఆససుపత్రిలో రోగులకు సరఫరా చేసే డైట్ విషయమై డైటీషియన్ ఎం.స్వర్ణలత వివరణ ఇచ్చారు. రోగులకు సరఫరా చేసే డైట్‌ను తాను రోజు పరిశీలిస్తున్నానని చెప్పారు. ఇక పాల విషయమై రోజు పాల ప్యాకెట్లను తాను పరశీలిస్తున్నానని, అదేవిధంగా స్దానిక డైరీల నుండి వచ్చే పాలను కూడా పరీక్షిస్తున్నానన్నారు.రోగులకు వేరు వెనగ ఉండలు, అరటి పళ్లు ప్రతిరోజు సరఫరా చేయడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో కమీషన్లకు తావు లేదన్నారు.


# ముస్లింల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



**రాజధాని ప్రతినిధి, వాహిద్, గుంటూరు :** ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని రానున్న కాలంలో ముస్లిం మైనార్టీలందరు తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని రాష్ట్ర హజ్ కమిటి డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ అన్నారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియోషన్ జిల్లా ఆధ్వర్యంలో నగర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన ఇషాక్ షాకు సన్మాన కార్యక్రమం పట్టాభిపురంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియోషన్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హజ్ కమిటి డైరెక్టర్ మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర చరిత్రలో ముస్లిం మైనార్టీ వర్గాల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఏ పార్టీ చేపట్టలేదని అన్నారు. రాష్ట్రంలో ముస్లిం వర్గాలను గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. బడ్జెట్‌లో అత్యధిక శాతం ముస్లిం మైనార్టీల సంక్షేమనికి కేటాయించారని అన్నారు. ఇంకా జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఒక ముస్లింకు పార్టీలో అత్యంత కీలకమైన పదవులు కట్టబెట్టారని అన్నారు. ఇంకా దుల్హన్ పథకం, విదేశీ విద్యకోసం పదిలక్షలు ఆర్థిక సహాయం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు దుకాన్ అవుర్ మకాన్ ఇంకా పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని అన్నారు. గుంటూరులో ముస్లిం మైనార్టీలు అత్యధికంగా ఉన్నందున ముస్లింలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్‌కు ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నగర మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన ఇషాక్ మాట్లాడుతూ తెలుగుదేశం మైనార్టీ సెల్‌ను అర్బన్ పార్టీకి ధీటుగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్‌లలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీనిమరింత పటిష్టం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన లాల్‌వజీర్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన షేక్ బాజి జిల్లా పార్టీ ఉపాధ్యాక్షులు ఇబ్రహింలనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ఖాదర్‌బుడే, షేక్ చినబాజి, షేక్ ఖాదదర్‌బాష, ఏడుకొండలు, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ మీరావలి ఇబ్రహిం, నగర పార్టీ నాయకులు రియాజ్‌బాష, మహిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'అసెంబ్లీ, హైకోర్టు' అబ్బురపరుస్తాయి

### సీఆర్‌డీఏ వర్క్‌షాపులో మంత్రి పి.నారాయణ



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** అమరావతి రాజధానిలో నిర్మించనున్న అసెంబ్లీ, హైకోర్టు ప్రపంచస్థాయి కట్టడాలుగా అబ్బురపర్చనున్నాయని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. స్థానిక గేట్‌వే హోటల్‌లో అమరావతి రాజధాని నిర్మాణంపై సీఆర్‌డీఏ రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌ను మంత్రులు పి.నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావులు ప్రారంభించారు. ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన రాజధాని నగరాల్లో అమరావతి రాజధాని ప్రజలకు గుర్తుండేలాగా నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మంత్రి నారాయణ అన్నారు. ఇందులో భాగంగా ప్రసిద్ధి చెందిన ఆర్కిటెక్ట్స్ నార్మన్ ఫోస్టర్ సంస్థతో రాజధాని నగరంలో నిర్మించే ప్రభుత్వ భవనాలు, హైకోర్టు, అసెంబ్లీ భవనాల సముదాయాలకు సంబంధించిన ఆకృతులను ఫైనల్ చేయడంలో చివరి దశకు చేరుకున్నామన్నారు. సచివాలయం డిజైన్లపై ప్రజల అభిప్రాయాలకు పబ్లిక్ డోమైన్‌లో ఉంచగా, ఇప్పటివరకు వెయ్యి మంది డైమండ్ ఆకృతికి మద్దతు ఇచ్చారని, 4 వేల మంది టవర్ ఆకృతికి మద్దతు ఇచ్చారన్నారు. డిజైన్లపై ప్రజల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రికి తెలిపి, ఖరారు చేస్తామని చెప్పారు. భవిష్యత్తు తరాలకు అమరావతి తలమానికంగా ఉండాలనే తలంపుతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామన్నారు. మొత్తం 61 టవర్లలో వివిధ విభాగాలు రాజధానిలో రానున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి క్వార్టర్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌లో ప్రధానంగా 5 అంశాలపై దృష్టి పెట్టామని అందులో ఎకనామిక్ డెవలెప్‌మెంట్, గవర్నెన్స్, లివబులిటి, స్మార్ట్ అండ్ సస్టైన్‌బులిటి తదితరమైన విషయాలపై ప్రధానంగా కేంద్రీకరిస్తామన్నారు. రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులు చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోతారని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఏడీసీ ఛైర్మన్ లక్ష్మీ పార్థసారథి భాస్కర్, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ ప్రసంగించారు. అమరావతి డీప్ డ్రైవ్ మొదటి రోజు వర్క్‌షాప్‌లో దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు, రాజధాని రైతులు పాల్గొన్నారు.

# శ్రీపర్రు దూళ్ల చెరువు వద్ద ఉద్రిక్తత


### రిలే నిరాహార దీక్షకు దిగిన నాయకులు




**రాజధాని ప్రతినిధి, ఎన్.మోహన్, ఏలూరు :** ఏలూరు మండలం శ్రీపర్రులో సుమారు50 ఎకరాల విస్తీర్ణంలో కొల్లేరు అభయారణ్య పరిధిలో తవ్విన దూళ్ల చెరువులో నీరు నింపడానికి ప్రయత్నించిన గ్రామస్తులను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. కొల్లేరు లంక గ్రామాల్లో బహిరంగంగానే విచ్చల విడిగా చెరువులు తవ్వి చేపల పెంపకం చేస్తుంటే వాటిని వదిలేసి పశువుల కోసం త్రవ్విన చెరువులో నీటిని నింపుతుంటే అడ్డుకోవడం అన్యాయమని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.అటవీ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునుగుతూ తమ గ్రామం పట్ల వివక్షత చూపుతున్నారని ఈ సందర్భంగా గ్రామస్తులు ఆందోళనకు దిగారు.ఈ కార్యక్రమంలో ముగ్గురు మహిళలు సొమ్మసిల్లి పడి పోవడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.అడుగు ముందుకు వేస్తే ఊరుకొనేది లేదని అవసరమైతే తమ ప్రాణాలను పణంగా పెడతామని గ్రామసస్దులు హెచ్చరించారు. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల లటవీశాఖ అధికారులు కొల్లేరులోని గ్రామాల్లో పశువుల కోసం గ్రామ పంచాయితీలకు పశువుల త్రాగునీటి కోసం త్రవ్విన చెరువులలో కొంత మంది స్వార్ధపరులు అక్రమసాగు చేస్తున్నా పట్టించుకోని అధికారులు దూళ్ల చెరువులో పశువులకు నీరు పెట్టడాన్ని వైల్డ్ లైఫ్ అటవీఅధికారులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ముందుకు వెళ్లేందుకు గ్రామస్తులు చేసిన ప్రయత్నాన్ని విఫలం చేశారు.ఈ వివాదం నేపథ్యంలో తమ విధులకు ఆటంకం కలిగించారంటూ అటవీశాఖ పెదపాడు బీటు ఆఫీసర్ గంగారత్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శ్రీపర్రు గ్రామ పెద్దలు ఘంటశాల సహదేవుడు,మరో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి నట్లు పోలీసులు తెలిపారు.కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని, కొల్లేరు ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీపర్రు గ్రామంలో కొల్లేరు సంఘం నాయకులు సైదు గోవర్దన్ నాయకత్వంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.ఈ దీక్షలో పైడిచింతపాడు,మహేశ్వర పురం, మానూరు, లింగారావు గూడెం,గ్రామలకు చెందిన నాయకులు, శ్రీ సర్వోన్నత స్వచ్ఛంధ సేవా సంఘం అధ్యక్షడు యోగి, కాటం మిల్కియార్,బల్లవరపు జోజి, లక్ష్మణ్, ముంగర జాన్ తదితరుదుల పాల్గోన్నారు.

# ఫాతిమా విద్యార్థులకు నీట్ కోచింగ్ ఉచితం

### ఫీజులు రిటన్‌కు యాజమాన్యం అంగీకారం : మంత్రి కామినేని



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఫాతిమా విద్యార్థులకు విజయవాడ పోరంకి నారాయణ కళాశాలలో రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి, నీట్ పరీక్ష కోసం ప్రత్యేక లాంగ్ టర్మ్ కోచింగ్ ఉచితంగా ఇస్తున్నామని మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు కళాశాల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇందుకయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఫీజు తీసుకున్నవారికి కూడా లాంగ్ టర్మ్ కోచింగ్ ఇప్పిస్తామన్నారు. 99 విద్యార్థుల్లో 1/3 వంతు మంది లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోడానికి అంగీకరించారన్నారు. ఫాతిమా విద్యార్థులు చెల్లించిన ఫీజులు తిరిగివ్వడానికి ఫాతిమా మెడికల్ కళాశాల యాజమాన్యం అంగీకరించిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు.

**నీట్ క్వాలిఫై అయ్యి... సీటొచ్చిన వారికీ ఫీజు చెల్లిస్తాం...**

నీట్ పరీక్షలో క్వాలిఫై అయ్యి ఏ,బీ కేటగిరిల్లో సీట్లోస్తే, వారికయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. అయితే, నీట్‌లో క్వాలిఫై అయిన విద్యార్థులు ఫాతిమా కళాశాల యాజమాన్యం నుంచి ఫీజు తీసుకోకుండా ఉండాలన్నారు. సీ కేటగిరీ కింద సీటు వచ్చిన వారి విషయం కూడా సీఎం దృష్టికి తీసుకెళతామన్నారు. అంతకుముందు ఫాతిమా విద్యార్థుల తల్లిదండ్రులతో జరిగిన సమావేశంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సీవీ రావు, అకాడమిక్ డిఎంఈ బాబ్జీ, ఫాతిమా కళాశాల ప్రతినిధులు, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి

### చివరి తేదీ డిసెంబరు 22

**రాజధాని ప్రతినిధి, ఎస్.కె.ఇమ్రాన్, విజయవాడ :** ఈ ఏడాది 2018 లో ఆంధ్రప్రదేశ్ హజ్ కోటా కింద సుమారు 3000 మంది హజ్ యాత్ర చేసుకునే అవకాశం వుంది. అయితే దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. 15వ తేదీ సాయంత్రం వరకు కేవలం 1851 మంది మాత్రమే ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అనంతపూర్ 184, చిత్తూర్ 214, ఈస్ట్ గోదావరి 33, గుంటూరు 319, కడప 227, కృష్ణా 164, కర్నూల్ 383, నెల్లూరు 91, ప్రకాశం 66, శ్రీకాకుళం7, విశాఖపట్నం 104, విజయనగరం 21, వెస్ట్ గోదావరి 38 మొత్తం 1851 మంది దరఖాస్తులు 15వ తేదీ సాయంత్రం వరకు ఎపి హజ్ కమిటీకి అందాయి. వున్న కోటా కంటే తక్కువ దరఖాస్తులు వస్తే డ్రా అవసరం లేకుండా హజ్ యాత్రకు వెళ్ళే అవకాశం వుంటుంది. కోటా కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే జనవరి మొదటి వారంలో డ్రా జరుగుతుందని ఎపి స్టేట్ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ లియాఖత్ అలీ తెలిపారు.

హజ్ కమిటీ ద్వారా కేవలం ఒక సారి మాత్రమే హజ్ చేయడానికి అవకాశం వుంది. ధరఖాస్తు చేసుకునే వారి పాస్ పోర్ట్ వ్యాలిడిటీ ఫిబ్రవరి 14,2019 వరకు వుండాలి. 70 ఏళ్ళు పై బడిన వారు రిజర్వ్ క్యాటగిరి కిందకి వస్తారు. వీరు నేరుగా హజ్ యాత్రకు వెళ్ళ వచ్చు. మిగతావారిని డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే భర్తీ చేయాలి. హజ్ దరఖాస్తు ఫారం ఆన్‌లైన్లో భర్తీ చేసి ప్రింట్‌అవుట్ కాపీని డిశంబరు 22వ తేదీ లోపు ఏపి హజ్ కమిటీకి పంపాలని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ లియాఖత్ అలీ తెలిపారు.


## మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మి జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| రెస్టారెంట్స్ | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| రెస్టారెంట్స్ | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| షాప్స్ | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| షాప్స్ | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| షాప్స్ | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| షాప్స్ | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| షాప్స్ | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| షాప్స్ | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| షాప్స్ | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| ట్రేడర్స్ | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

### మ్యారేజీ లింగ్స్

| | | |
|---|---|---|
| షేక్ జానీ | విజయవాడ | 9985394613 |

# సేవే పరమావధిగా డా.భక్తియాదవ్




కార్పొరేట్ వైద్యశాలల్లో డాక్టర్లు జలగల్లా పిండేస్తుంటే వైద్యం సామాన్యుడికి అందుబాటులోలేక ఏదైనా రోగం పాలైతే ఆస్తులన్నీ హరీ అంటము లేదంటే అప్పుల పాలవుతున్న ఈ రోజుల్లో డాక్టర్ భక్తియాదవ్ (91)గుర్తుకురాక మానరు. ఆమె మనసా,వాచా,కర్మేణా డాక్టర్ అంటే ప్రాణం పోసేవారిగానే గుర్తుండిపోతారు. ఈ ఏడాది ఆగస్టు 14న మృతిచెందిన ఆమె సేవ, త్యాగనిరతి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేసుమా ! వైద్యుడు అంటే దేవుడు అనే ప్రజా నమ్మకానికి మారుపేరుగా నిలిచారు ఆమె. ఎంతో మందికి ప్రాణం పోసి వారిపాలిట దేవత అయ్యారు.

డాక్టర్ దీదీగా అందరికీ చిరపరిచితురాలైన ఆమె మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో తొలి మహిళా ఎంబీబీఎస్ డాక్టరు. భక్తి యదవ్ అంటే నిస్వార్థానికి మారుపేరు, మానవత్వానికి మచ్చుతునక. ఆమె ఏదో ఒకరోజు, ఒక నెల, ఒక సంవత్సరం కాదు తన కెరీర్ అంతా నిస్వార్థంగానే పనిచేశారు. దాదాపుగా 70 ఏళ్ళు అవసరమైనవారందరికీ లేదనకుండా ఉచితంగా వైద్య సేవలు అందించారు. పైసలు ఇస్తేనే కానీ కనీసం నాడి పట్టని వైద్యులు ఉన్న ప్రస్తుత కాలంలో డాక్టర్ భక్తి యాదవ్ లాంటి డాక్టర్లు ఉండడం నిజంగా నమ్మశక్యం కాని విషయమే. 91 ఏళ్ళ వృద్ధాప్యంలోనూ, వయస్సు రీత్యా శారీరకంగా చాలా బలహీనంగా ఉన్నప్పటికీ, అస్టియోపోరోసిన్‌తో బాధపడుతున్నప్పటీ పేదవాళ్ళకి





తన సేవలను కొనసాగించారామె.

1926 లో ఏప్రిల్ 3వ తేదీన ఉజ్జయిని జిల్లాలోని మహిదాపూర్ పట్టణంలో ఆమె జన్మించారు. ప్రాథమిక విద్యను గారోత్ పట్టణంలోనూ, స్కూల్ చదువును ఇండోర్‌లోని అహ్యా ఆశ్రమం స్కూల్‌లోనూ పూర్తిచేశారు. ఆమె తన మేనమామ ఇంట్లో ఉండి విద్యను పూర్తి చేశారు. ఇండోర్ ఎంజీఎం మెడిక్ కాలేజ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. భక్తి యాదవ్. 1948కి చెందిన ఈ బ్యాచ్‌లో ఉన్న ఏకైక విద్యార్థిని ఆమె. ఈ బ్యాచ్‌లో మెడికల్ గ్రాడ్యుయేషన్ చేసిన మిగిలినవాళ్ళంతా పురుషులే. అయినా ధైర్యంగా, మొక్కవోని దీక్షతో తన చదువును పూర్తి చేయడం చదువు అంటే ఆమెకున్న ప్రీతి అర్థమయ్యేలా చేస్తుంది. ఆడపిల్లలను స్కూల్‌కి పంపించడానికి కూడా వెనుకాడే ఆ రోజుల్లోనే ఆమె ఎంబీబీఎస్ పూర్తి చేయడం విశేషం.

చదువు పూర్తయ్యాక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేందుకు అవకాశం వచ్చినా ఆమె నిరాకరించారు. దుస్తుల మిల్లులో పనిచేసే పేద కార్మికుల భార్యలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఆమె నందలాల్ భండారీ మెటర్నిటీ హోమ్‌లో చేరారు. ఈ సంస్థ హెడ్‌గా అనేక దశాబ్దాలు పనిచేశారు. తర్వాత పరదేశిపురా ప్రాంతంలోని సొంతంగా నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించారు. ఇండోర్‌లో గైనకాలజిస్ట్‌గా ఆసుపత్రిని ప్రారంభించిన ఆమె ఆనాటి నుంచీ అంటే 1948 నుంచీ రోగులకు ఉచితంగానే సేవలు అందించారు. తన చదువు లేదా నైపుణ్యాలను ఆమె ఏనాడూ డబ్బు సంపాదించేందుకు ఉపయోగించలేదు.

డాక్టర్ భక్తి యాదవ్ లక్ష మందికి ఉచితంగా సేవలు అందించారంటే నమ్మగలరా! ఇందులో ప్రత్యేకించి బలహీన వర్గాల మహిళలే ఎక్కువమంది ఉన్నారు. మొత్తం 68 ఏళ్ళ తన కెరీర్‌లో ఎలాంటి ఫీజు తీసుకోకుండా వెయ్యి ప్రసవాలు చేశారు. వెయ్యి మంది చిన్నారులకుకొత్త జీవితాన్ని ఇచ్చారు. ఆమె దగ్గరకు వచ్చేరోగులకు ప్రాణదానం చేసే వైద్యురాలిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించారు. సాధారణ డెలివరీ కోసం మధ్యప్రదేశ్‌లోని సుదూరాల నుంచే కాదు గుజరాత్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల నుంచి అనేకమంది మహిళలు ఆమె వద్దకు వచ్చే వారంటే ఆమె మీద ఉన్న నమ్మకం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

రోగులకు ఆమె సేవలు అందించే విధానం డాక్టర్లలందరికీ స్ఫూర్తిదాయకమైంది. తాను జీవించి ఉన్నతకాలం ఉచితంగా ప్రజలకు వైద్య సేవ చేయాలనే ఆమె ఆకాంక్షను నెరవేర్చుకున్నారు. అనుకున్నది అనుకున్నట్టుగా చేయడం అందరి వల్లా అయ్యే పని కాదు. ఇది ఆమె చేసి చూపించారు. ఈ ఏడాది పద్మశ్రీ అవార్డును ఎంపికైన ఆమె రాష్ట్రపతి నుంచి ఈ అవార్డును అందుకునేందుకు ఆమె ఆరోగ్య కారణాల రీత్యా ఢిల్లీకి వెళ్ళలేదు. జిల్లా కలెక్టర్ నరహరి ఆమె నివాసానికి వెళ్ళి ఈ అవార్డును అందజేశారు. ఇన్‌ఛార్జి మంత్రి జయంత్ మాలవ్య, మేయర్ మాలిని గౌడ్ కూడా కలెక్టర్‌తో పాటు ఆమె నివాసానికి వచ్చారు. ఇలాంటి వారిని మన ప్రభుత్వాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తాయనడం కఠినమైన వాస్తవం. ఆమెకు ఉచిత వైద్య సేవలు అందించడం ప్రారంభించిన 68 ఏళ్ళ తర్వాత గానీ పద్మశ్రీ రాకపోవడమే ఇందుకు మంచి ఉదాహరణ. ఆమె ఇలాంటి విషయాలేమీ పట్టించుకోలేదు. ఎప్పుడూ ఆనందంగానే తనదైన శైలిలో సేవలు కొనసాగించారు.

– ఖాన్

## కాలమ్



### పేద పిల్లల ఉచిత వైద్యం !

**మద్రాసు (చెన్నై)లో అత్యాధునిక సదుపాయాలతో 600 మంది పిల్లల డాక్టర్లుగల హాస్పటల్ ఉంది.**

మద్రాసు ఎగ్మోర్ రైల్వే స్టేషనులో దిగి అక్కడ పోలీసులు, అధికారులు, సామాన్యులు ఎవరిని అడిగినా చిల్డ్రన్ హాస్పటల్ అడ్రస్ చెబుతారు. నవజాత శిశువుల మొదలు 12 ఏళ్ళ పిల్లల వరకు ఎటువంటి వైద్యమైనా రూ. 10 లక్షలు ఖర్చు కాగల గుండె సంబంధిత వ్యాధులతో సహా ఉచిత వైద్యం అందుతుంది. ఈ ఆసుపత్రిని కంచి కామకోటి చైల్డ్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలోని సదుపాయాలు కార్పొరేట్ తరహాలో ఉంటాయి.

**కనుక ఈ హాస్పటల్ గురించి అవసరమైనవారికి దయచేసి చెప్పండి.**

Hospital name
Kanchi Kamakoti Child Trust 12A,
Nageshwara Road, Nungambakkam,
Chennai-600 034, Tamil nadu

**వివరాల కోసం**
ఫోన్ : **9573799997, 9640640878, 9677003334, 914442001800.** సంప్రదించండి.

EMAIL: info@kkcth.org
http://www.kkcth.org/facilities/hospital-facilities/

**" అజ్ఞాత వ్యక్తి " మళ్ళి ఆజ్ఞాతంలోకి వెళ్ళిపొయ్యారు. మళ్ళీ చంద్రబాబుకు ఏదైనా సమస్య వచ్చి నప్పుడు, అప్పుడు మళ్ళీ ప్రజలు గర్తుకు వస్తారు. మళ్ళీ 4 రోజులు ఆ ఊరు, ఈ ఊరు తిరుగుతారు. పచ్చ మీడియా ఆ పర్యటనలను హైలేట్ చేస్తుంది. అప్పుడు కూడా ప్రతిపక్షాన్ని ప్రశ్నిస్తారు. మళ్ళీ వెళ్ళిపోతారు. అయ్యా అజ్ఞాత వ్యక్తి, మీరు ఎక్కడున్నారో తెలియదు గానీ, రాజధాని నిర్మాణం అనే సాకుతో రైతుల భూములను ఆక్రమించుకుంటున్న సందర్భంలో మీరు రాజధాని గ్రామాలలో పర్యటించారు. ఆ సందర్భంలో మంగళగిరి మండలం బేతపూడి గ్రామంలో జరిగిన సభలో మీరు మాట్లాడుతూ రాజధానికి రైతులు ఇష్ట పూర్వకంగా భూములు ఇస్తే నాకు అభ్యంతరం లేదు. కానీ రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తే మాత్రం సహించే ప్రసక్తే లేదు, అలా చేస్తే రైతుల కోసం ఈ బేతపూడి గ్రామంలోనే ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని సెలవిచ్చారు. అయ్యా అజ్ఞాతవ్యక్తి, రాజధాని ప్రాంతంలో వెయ్యి ఎకరాలపై చిలుకు, ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. మీరు ఎక్కడున్నారో, ఇది మీ దృష్టికి వచ్చిందోలేదో, దయచేసి ఒక్కసారి పేపర్ చూడండి. మీ రాక కోసం, మీ రైతులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.**

## రాజధాని రైతుల ఆగ్రహం

**పెనుమాక సి.ఆర్.డి.ఎ కార్యాలయం ముందు ధర్నా**

**రాజధాని, పెనుమాక:** రాజధాని నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం సీడ్ క్యాపిటల్‌లోని పెనుమాకకు సంబంధించి 628.28 ఎకరాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు వివిధ దినపత్రికల్లో వచ్చిన ప్రకటనపై పెనుమాక రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. స్థానిక సిఆర్‌డిఎ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. నల్ల జెండాలు చేత బట్టి కలెక్టర్‌కు,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం ఎంత భయపెట్టినా తాము భూములిచ్చేది లేదని రైతులు తేల్చి చెప్పారు. సుమారు గంటపాటు సిఆర్‌డిఎ కార్యాలయం ముందు రైతులు తమ ఆందోళనను కొనసాగించారు. ప్రాణాలు పోయినా భూములు వదులుకునేది లేదని హెచ్చరించారు. అవసరమైతే ప్రభుత్వంపై కోర్టులో కేసులు వేస్తామని చెప్పారు. మూడు పంటలు పండే సారవంతమైన భూములను ఏ లెక్కన రాజధాని నిర్మాణానికి తీసుకుంటారని, నోటిఫికేషన్ ఇచ్చిన కలెక్టర్‌పై కూడా అవసరమైతే సుప్రీంకోర్టులో కేసు వేస్తామని రైతులు తెలిపారు. రైతులు గుంటక నరేష్‌రెడ్డి, అల్లు రామ్మోహనరెడ్డి, కె.రాఘవరెడ్డి, మేకా వెంకట సుబ్బారెడ్డి, ముప్పెర సుబ్బారావు, కాపరైతు సుందరయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలతో భయాందోళనలు

**రాజధాని , తుళ్ళూరు :** నవ్యాంధ్రరాజధాని ప్రాంతమైన రాయపూడి నిమ్మకాయల మార్కెట్ సమీపంలో మలుపు వద్ద టిప్పరు బోల్తా కొట్టింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుళ్ళూరు వైపు నుంచి వస్తున్న టిప్పరు రాయపూడి మలుపు వద్ద అదుపు తప్పి పక్కనేఉన్నపాల వాగులోపడిపోయింది టిప్పరు బోల్తా పడేసమయంలో డ్రైవరు అప్రమత్తమై కిందకి దూకడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు వాగులో పడ్డ టిప్పరును రెండు ప్రొక్లెయినర్‌లతో రోడ్డుపైకి తీసుకొచ్చారు ఇదిలా ఉండగా తుళ్ళూరులోని మేరిమాత హైస్కూల్ వద్ద బైకును కారుఢీకొట్టింది దీంతో బైకుపై ఉన్న తుళ్ళూరుకు చెందిన గద్దె సురేంద్ర అనే వ్యక్తి కాలుకు తీవ్ర గాయమైంది. దీంతో అతనిని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్ళారు. ప్రమాదానికి కారణమైన కారు అధికారపార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి కుమారుడిదిగా చెప్పుకుంటున్నారు. టిప్పర్లు లారీలను అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని రాయపూడి గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయపూడిలో వాగులోకి టిప్పరు బోల్లా కొట్టడంపై వారు స్పందిస్తూ, నాలుగు రోజుల క్రితం టిప్పరు. అతివేగంగా వస్తూ తుళ్ళూరులోని కొత్తూరు సెంటర్‌వద్ద బస్టాఫ్‌లోకి దూసుకు పోయిందని, ఆ సమయంలో బస్టాప్‌లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. రాజధాని ప్రాంతంలో టిప్పర్ల కారణంగా పలువురు మృత్యువాత పడ్డారని అనేకమంది గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలను రోడ్డుపై ఉంచి ఆందోళనలు చేసినా సిఆర్‌డిఎ అధికారులకు చెవికెక్కడం లేదన్నారు.

## ఏపీలో 90 వర్చువల్ తరగతి గదులు ప్రారంభం

**మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు**



**రాజధాని, అమరావతి :** రాష్ట్ర వ్యాప్తంగా 90 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వర్చువల్ తరగతి గదులను ప్రారంభించామని మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్చువల్ తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు విద్యకు అత్యధికంగా ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. చారిత్రాత్మక ప్రధాన్యత గల ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో తరగతులను ప్రారంభించడం పట్ల తాను అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ డిజిటల్ తరగతి గదులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రాజమండ్రి, గుంటూరు, కాకినాడ, అనంతపురం, విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులతో మంత్రి గంటా ఆడియా మీడియా ద్వారా అనుసంధానమై వారి అభిప్రాయాల్ని అడిగి తెల్సుకున్నారు. డిజిటల్ తరగతులను ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాంలో ఎమ్మెల్సీ డాక్టర్ ఎఎస్ రామకృష్ణ విద్యాశాఖ స్పెషల్ కమిషనర్ జీ.ఎస్. పండాదాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ వెలగా జోషి, ఆర్‌యూఎస్ఏ అధికారులు వరద రాజన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వ సహకారం

**ఎపిడబ్ల్యుజెఎఫ్ 10వ మహాసభలో బడేటి, సూర్యారావు, అంబికా కృష్ణ, భాస్కర నరసింహం**

**రాజధాని ప్రతినిధి, ఏలూరు, రాజు :** జర్నలిస్టులకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే బడేటి కోట రామారావు (బుజ్జి) అన్నారు. స్థానిక ఎంపిడిఓ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల (ఏపిడబ్ల్యుజెఎఫ్)10 వ వార్షిక సర్వసభ్య సమావేశం జరగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.బాలశౌరి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే బడేటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ జర్నలిస్టులు సమాజంలో నైతిక విలువలను కాపాడి ప్రజలకు వాస్తవాలు తెలిపినపుడే వారి వృత్తికి న్యాయం చేసిన వారవు తారని అన్నారు. సమాజంలో జర్నలిస్టులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, వారు ఆ స్థానాన్ని కాపాడుకుంటూ ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని కోరారు. జర్నలిస్టులు కోరుతున్న విధంగా చంద్రబాబు ప్రభుత్వం త్వరలోనే మూడు పడకల గృహాలను ఇవ్వడానికి విధివిధానాలను రూపొందిస్తోందని అన్నారు. గతంలో కొంతమంది సీనియర్ జర్నలిస్టులు ఒక వార్త రాస్తే ఎంతో విలువ ఉండడమే కాకుండా ప్రజలకు సరయైన సంకేతం అందించేవారని, దానికి ప్రభుత్వం వెంటనే స్పందించేదని బడేటి అన్నారు. రాష్ట్ర టివి, చలనచిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులకు కలం ఒక ఆయుధం అని, దానిని సరిగా ఉపయోగించినపుడే ఆ జర్నలిస్టులకు సార్థకత లభిస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దగ్గర, ముఖ్య మంత్రి దగ్గర పరిష్కరించడానికి తాము ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

**మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి :** ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టులకు సత్వరమే ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం, అక్రిడిటేషన్లు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని కాని గ్రామీణ ప్రాంతాల్లో నుండి ఎంతో శ్రమకోర్చి వార్తలు రాసే విలేకర్లకు జీవన భద్రత కరువైందని, ఆర్థిక ప్రోత్సాహంకూడా లేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, అందులో ప్రభుత్వం, జర్నలిస్టులు, ఉన్నతాధికారులను భాగస్వాములను చేయాలని ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎస్‌సీఎల్‌కి 23 భారీ మొండి ఖాతాలు

**ముంబై :** దేశంలోని బ్యాంకుల్లోని 28 భారీ మొండి ఖాతాల పరిష్కారానికి భారతీయ రిజర్వు బ్యాంకు(ఆర్‌బీఐ) విధించిన గడువు ముగియడంతో బ్యాంకుల్లోని దివాలా తీర్పుల కోసం 28కిగాను 23 మొండి ఖాతాలను నేషనల్ కంపెనీ న్యాయ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) కి నివేధించనున్నాయి. బ్యాంకులు డిసెంబరు 31 నాటికి ఎన్‌సీఎల్‌టీకు వాటిని అప్పగించడం లేదా డిసెంబరు 13 నాటికి 28కి పైగా ఉన్న మొండి ఖాతాలను పరిష్కరించాలని ఆగస్టులో ఆర్‌బీఐ కోరింది. కాగా సుమారు 4 ట్రిలియన్ల మొండి రుణాలకు సంబంధించి 40 శాతంగా ఈ 28 ఖాతాలు ఉన్నాయి. మరో 10 నుంచి 15 రోజుల్లో ఈ మొండి ఖాతాలను ఏమీ చేయడానికి అవకాశం లేదని ప్రభుత్వరంగ బ్యాంకు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అయితే ముగిసిన గడువున పెంచాలని తాము కోరుతున్నప్పటికీ, ఆర్‌బీఐ ఆ మేరకు చేస్తుందని ఆశించడం లేదని అనేక మంది బ్యాంకర్లు పేర్కొన్నారు. ఈ బ్యాంకు ఖాతాల తుది గడువు ముగిసినట్లయితే, వచ్చే 18 రోజుల్లో వాటికి ఎన్‌సీఎల్‌టీకి నివేదించనున్నాయి.

## ప్రపంచ రాజధానులకు రోల్‌మోడల్‌గా నిర్మిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

బయట మైక్రోసాఫ్ట్ కంపెనీని ఏర్పాటు చేస్తే హైదరాబాదులో ఏర్పాటు చేస్తానన్నారని అందులో భాగంగా అనుకున్న విధంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో అంతర్జాతీయ ఐ.టి కంపెనీలు హైదరాబాదుకు రావడం జరిగిందన్నారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయిందని, దాంతో ఎన్నికలలో ఒక మంచి రాజధానిని నిర్మిస్తానని హామీ ఇచ్చానన్నారు. దాని ప్రకారం అమరావతి రాజధానికి అంకురార్పణ జరిగిందన్నారు. నేను ఇచ్చిన ఒక పిలుపుతో అమరావతి రైతులు 35 వేల ఎకరాల భూములు ఇచ్చారన్నారు. నాపై నమ్మకం ఉంచి భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చినందుకు రైతులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ ఎకానమి స్టేట్‌గా మార్చేందుకు ఎన్నో మేధోమధనాలు చేశామని, అందులో భాగంగానే ఇంజనీరింగ్ కళాశాలలను పెంచడం, ఐటీ వేళ్లూనుకోవడానికి కృషి చేశానన్నారు. నూతన అమరావతి రాజధాని నగరం నిర్మించడం భగవంతుడు నాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నానన్నారు. ఎన్నో నగరాలు నిర్మించుకునే అవకాశం రావచ్చు, కాని పరిపాలన నగరాన్ని నిర్మించుకునే అవకాశం అరుదుగా వస్తుందని ఆ అవకాశం నాకు లభించిందన్నారు. సింగపూర్ వంటి అత్యుతమ రాజధాని నగరాన్ని నిర్మిస్తామని ఎన్నికలకు ముందు ప్రజలకు మాటిచ్చానని, సింగపూర్ అంటే అందమైన నగరం, సురక్షితంగా ప్రజలు నివసించే నగరమని విశ్వసిస్తారన్నారు. ఎన్నికలు అవ్వగానే సింగపూర్ వెళ్లి ఎటువంటి అంచనాలు లేకుండా అమరావతి రాజధానికి బృహత్తర ప్రణాళిక ఇవ్వగలరా అని అక్కడి ప్రభుత్వాన్ని అడిగానని దానికి వారు సమ్మతించి మనకు ఆరు నెలల్లో అద్భుతమైన మాస్టర్‌ప్లాన్ ఇచ్చారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఏ ప్రజాస్వామ్య దేశంలోనూ లేని విధంగా రాజధానికి ల్యాండ్ పూలింగ్‌లో పైసా చెల్లించకుండానే రైతులు భూములు ఇచ్చారని ఇది ఒక అపూర్వమన్నారు.

ప్రపంచంలోని ఉత్తమ సలహాదారులతో కార్యశాల నిర్వహించడంతో సరిపెట్టుకోనని, స్ఫూర్తి నింపే మీలాంటి మేధావుల సహకారం కావాలని, ఎందుకంటే అమరావతిని ప్రపంచ శ్రేణి నగరంగా కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నగరాలలో ఒకటిగా నిర్మాణం చేయాలని సంకల్పిస్తున్నానన్నారు. అమరావతి రాజధాని నగరం కాలువల నగరమని, మరే నగరానికి ఇలాంటి అనుకూలతలు లేదని అమరావతిలో జలం, పచ్చదనం రెండూ ఉన్నాయని, అవే అమరావతికి అదనపు వనరులని తెలిపారు. అమరావతి రాజధానిలో నివసించే వారికి అదనంగా మరో 20 ఏళ్ల జీవతకాలం పెరుగుతుందని, సంపూర్ణ కాలుష్య రహిత రాజధాని నగరాన్ని నిర్మించుకుంటున్నామన్నారు. రాజధానికి ఒక బెంచ్ మార్క్ ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అందించాలని కోరుకుంటున్నానని తెలిపారు.

రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో ఆనంద నగరాలు రూపుదిద్దడంపై , 11 దేశాలకు చెందిన 70 మంది నిపుణులు, 40 కంపెనీలు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అమరావతిని ప్రపంచశ్రేణి నగరంగా తీర్చిదిద్దడానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై రెండు రోజుల కార్యశాలలో సమగ్రంగా చర్చ జరిగింది. ఇందులో జీవించు–ఆనందంగా జీవించే విధంగా, పట్టణీకరణ, స్మార్ట్ సిటీస్, సాధికారిత, ట్రాన్స్‌పోర్ట్, మొబిలిటి, సాగు, త్రాగు, నీటి వ్యవస్థ, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్, పునర్వినియోగం , మీడియా సిటీ, మెడికల్ సిటీ, నాలెడ్జ్ సిటీ, ఎడ్యుకేషనల్ సిటీ వంటి 9 నగరాలపై చేపట్టాల్సిన అంశాలపై ప్యానల్ డిస్కషన్ వివరాలను ముఖ్యమంత్రి ఆయా ప్రతినిధులు వివరించారు.


అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని నగరాల నమూనాల ఆకృతులను పరిశీలించారు.

# బ్యాంకులకు మో(మూ)డింది

ప్రజలు బ్యాంకుల్లో దాచిన డిపాజిట్లపై కేంద్ర ప్రభుత్వం కన్ను పడింది.దేశప్రజలపై నోట్లరద్దు, జీఎస్టీ ప్రభావం ఇంకా కరాళనృత్యం చేస్తుండగానే కేంద్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్ఆర్‌డీఐ) బిల్లును ప్రవేశ పెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. దీంతో మీ ఖాతాలోని సొమ్ముకు ప్రస్తుతమున్న భద్రత కూడా కరువయ్యేలా చేయనుందని ఆర్థికరంగ నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, పదవీవిరమణపొందిన తర్వాత శేష జీవితాన్ని ఇబ్బంది లేకుండా గడపడం ,రోగాలు వచ్చినా తట్టుకోవడం కోసం ఇలా చాలా మంది బ్యాంకుల్లోనే డబ్బులు వేస్తారు. మరీ ముఖ్యంగా ఫిక్స్ డిపాజిట్లు చేస్తారు. వడ్డీ తక్కువ అయినా అసలుకు గ్యారెంటీ అని వారి నమ్మకం. ఎందుకంటే మనదేశంలో ప్రభుత్వ బ్యాంకులు అంటే జాతీయ బ్యాంకులు ఇంతవరకూ ప్రజల డబ్బును ఎగ్గొట్టిన చరిత్ర లేదు. కాని ఇప్పుడు ఎఫ్ఆర్‌డీఐ ద్వారా ఓ ప్రమాకరమైన చట్టం చేసేందుకు మోఢీ ప్రభుత్వం సిద్ధమైంది. ఆ ప్రకారం మీరు డబ్బు దాచుకున్న బ్యాకు నష్టపోయినా, దివాళా తీసినా ప్రభుత్వానికి ఎటువంటి బాధ్యతలేదు..

ఇది ప్రస్తుతం ఈ బిల్లు పార్లమెంటు సెలక్ట్ కమిటీ పరిశీలనలో ఉంది. అది ఆమోదిస్తే వెంటనే కేబినెట్ క్లియర్ చేయాలి.. ఆ తరువాత వచ్చే సమావేశాల్లోనే ఈ బిల్లు చట్టరూపం దాలుస్తుంది. ఇప్పటి వరకు ఏదయినా జాతీయ బ్యాంకు దివాళాతీస్తే దానికి ప్రభుత్వం గ్యారెంటీగా ఉండేది. ప్రజల డబ్బు తిరిగి ఇచ్చేందుకు బెయిల్ అవుట్ ప్యాకేజీ ఇచ్చేవారు. దీంతో మనం డిపాజిట్ చేసుకున్న డబ్బుకు భారత ప్రభుత్వమే గ్యారెంటీ అన్నమాట. కాని ఇక నుంచి ఆ బ్యాంకుకు, అందులోని మీ డబ్బుకు ఎలాంటి గ్యారెంటీ లేదంటోంది కేంద్ర ప్రభుత్వం.

ఈ కొత్త చట్టం ప్రకారం ఓ కార్పొరేషన్ ఏర్పాటవుతుంది. బిల్లులో ఈ కార్పొరేషన్‌కు ఎంతగా తిరుగులేని అధికారాలు కట్టబెట్టారంటే.. దివాలా తీసిన బ్యాంకు అప్పులన్నింటినీ ఈ కార్పొరేషన్ రద్దు చేసేయవచ్చు. అంటే దీని అర్థం.. మనం కష్టపడి సంపాదించి దాచుకున్న డబ్బును కూడా బ్యాంకులు తిరిగి ఇవ్వక్కర్లేదు.అంతేకాదు ఈ కొత్త చట్టం ప్రకారం మనం పిల్ల పెళ్లికో లేక చదువుకో ఓ పది లక్షల రూపాయలను ఐదేళ్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశామనుకుందాం. బ్యాంకువారు దానిని మన అనుమతి లేకుండానే 20 ఏళ్లకు డిపాజిట్ పిరియడ్ మార్చేయవచ్చు. అంటే ఏ అవసరం కోసం మీరు దాన్ని దాచుకున్నారో అవసరాన్ని తీర్చుకోవడానికి ఆ డబ్బు మనకు లభించదన్నమాట. ఉదాహరణకు ఖాతాదారుడు రూ.15 లక్షలు సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌లో దాచుకుంటే దానిని లక్ష రూపాయలకు మార్చేయవచ్చు. లేదా రూ.15 లక్షల మొత్తాన్ని తమకు నచ్చినట్లు 5–10 ఏళ్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా మార్చేయవచ్చు. ఇలా చేయడానికి దేనికీ వినియోగదారుడి అనుమతి అవసరంలేదన్నమాట




ప్రస్తుతం మీ ఖాతాలోని సొమ్ములో లక్ష రూపాయల వరకు బ్యాంక్ బీమా కవరేజీ కల్పిస్తుంది. ఒకవేళ బ్యాంక్ దివాలా తీసినా రూ.లక్ష వరకైతే తిరిగి చేతికొస్తుంది. అంతకు మించి జమ చేసిన సొమ్ముకు మాత్రం ఎలాంటి భద్రత ఉండదు. అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్ఆర్‌డిఐ) బిల్లుపై కొందరు విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లు గనుక చట్టంగా మారితే బ్యాంక్ ఖాతాల్లోని సొమ్ముకు ఇప్పుడున్న భద్రత కూడా లేకుండా పోతుందని వారు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే, దివాలా తీసిన బ్యాంకు డిపాజిటర్ల సొమ్ముతో కొంత నష్టాలను పూడ్చుకునేందుకు ఎఫ్ఆర్‌డిఐ బిల్లులోని 'బెయిల్ ఇన్' ప్రొవిజన్ వీలుకల్పిస్తుంది. అయితే, బ్యాంకర్లు మాత్రం ఈ బిల్లు విషయంలో ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అంటున్నారు.

**అరుణ్ జైట్లీ వివరణ**

వివాదంగా మారుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. బ్యాంక్ డిపాజిట్లకు ఎటువంటి ఢోకా లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వెల్లడించారు. నగదు డిపాజిట్లకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఎఫ్ఆర్డీపై బిల్లులోని బెయిల్ ఇన్ వివాదస్పదమైంది. ఆర్థిక సంస్థలు ఆ క్లాజ్ ప్రకారం డిపాజిటర్ల సొమ్మును కేంద్ర ప్రభుత్వం వాడుకునే అవకాశాలున్నాయి. గత ఆగస్టులోనే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ తన నివేదికను ఈ శీతాకాల సమావేశాల్లో సభలో ప్రవేశపెట్టనుంది. ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థీకృత సంస్కరణల దన్నుతో దేశ ఆర్థిక వ్యవస్థ అధిక వృద్ధి రేటు పథంలో దూసుకెళ్లడానికి రంగం సిద్ధమయిందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రస్తుతం మౌలిక సౌకర్యాల రంగం గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడంపై కేంద్రీకరించిందని ఆయన వెల్లడించారు. తమ ప్రభుత్వం సరయిన సమయంలో వృవస్థీకృత సంస్కరణలు అమలు చేయడానికి పూనుకుందని ఫలితంగా రానున్న రోజుల్లో అధిక వృద్ధి రేటుతో ఆర్థిక వ్యవస్థ దూసుకెళ్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే తమ ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేయడంతో పాటు వస్తు సేవల పన్ను (జీఎస్టీ)ను అమలు చేసిందని పేర్కొన్నారు.

– బోస్

# శాంతాక్లాజ్, క్రిస్మస్ ట్రీ ప్రత్యేకతలు



క్రైస్తవ పండుగలలో కిస్మస్ అనేది ప్రధానమైన పండుగ. ప్రపంచ వ్యాప్తంగా ఈ పండుగను అనేక బిలియన్ల మంది ప్రజలు జరుపుకుంటారు. అందువలన క్రిస్మస్ ఆచారాలు కూడా సమ ృద్ధిగానే ఉన్నాయి. క్రిస్మస్ అనగానే ఎర్రబట్టలు వేసుకున్న క్రిస్మస్‌తాత గుర్తుకొస్తాడు.పిల్లలందరికీ బిస్కెట్లు, చాక్లెట్లు, బహుమతులు తెస్తారని ప్రపంచవ్యాప్తంగా పిల్లలు నమ్ముతారు.నిజానికి క్రిస్మస్‌తాతను విదేశాల్లో శాంతాక్లాజ్ అంటారు. ఆయన అసలు పేరు సెయింట్ నికోలస్, ఆయన క్రైస్తవ బిషప్‌గా పనిచేశారు. గొప్పకుటుంబంలో పుట్టినా చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయాడు. దీంతో ఆయన తన డబ్బును పేదసాదలకోసం వినియోగించేవారు. అందునా ఆయనకు పిల్లలంటే మహాప్రీతి. దీంతో పేదపిల్లలకు వారికి తెలియకుండా అనేక బహుమతులను రాత్రిపూట ఎవరికీ కనిపించకుండా పెట్టి వెళుతుండేవారు. కిస్మస్ సమయంలో బహుమతులు ఇచ్చుకోవాలనే ఆలోచన ఎలా వచ్చిందా అని ఆలోచిస్తున్నారా? ఈ సంప్రదాయం మాగీ లేదా శిశువు యేసు బహుమతులను ఇవ్వటం ముగ్గురు జ్ఞానులను నుండి వచ్చింది.

**క్రిస్మస్ చెట్టు :** శీతాకాలం ఒక పచ్చని చెట్టుకొత్త జీవితాన్ని, ఆనందం, ఆశను సూచిస్తుంది. పశ్చిమ దేశాల్లో చలికాలం మంచు వల్ల మొక్కలన్నీ తమ జీవాన్ని కోల్పోతాయి. కానీ క్రిస్మస్ చెట్టుగా పిలుచుకునే ఫర్ ట్రీ మాత్రం పచ్చగానే ఉంటుంది. అందుకే ఇది జీసస్ నిత్యజీవానికి, చైతన్యానికి ప్రతీక అని అందరూ అనుకుంటూ ఉంటారు. అంతే కాదు..ఇంతకు ముందు రోజుల్లో క్రిస్మస్ చెట్టును కొవ్వొత్తులతో అలంకరించేవారు. కొవ్వొత్తి తనను తాను కగించుకుంటూ మనందరికీ వెలుగును అందిస్తుందని నమ్మకం. ఏసుక్రీస్తు జీవితంలోనూ ఇదే గమనించవచ్చు. ఇతరుల పాపాలను తొలగించడానికి ఆయన తన ప్రాణాలను వదిలేశారు. ఈ విధంగా క్రిస్మస్ చెట్టును ఏసుక్రీస్తు జీవితానికి ప్రతీకగా భావిస్తుంటారు.

క్రిస్మస్ చెట్టు పుట్టుక గురించి ఒక కథ ప్రచారంలో ఉంది. అది చలికాలంలో ఒక రాత్రి. ఒక చిన్న పాకలాంటి ఇంట్లో వాలంటైన్, మేరీ అనే ఇద్దరు పిల్లలు వాళ్ల నాన్న కోసం వేచి చూస్తున్నారు. అప్పటికే వాళ్లు భోజనం చేసి రెండు రోజులు దాటింది. ఆహారం తీసుకొస్తానని వెళ్లిన నాన్న ఒక్క రొట్టెముక్కతో తిరిగొచ్చాడు. ఆ రొట్టె ముక్కనే ముగ్గురూ పంచుకొని ప్రార్థన చేసుకుని తినబోతుండగా, తలుపు శబ్దం అయింది. వెళ్లి చూస్తే ఒక కుర్రాడు, చలితో వణుకుతూ కనిపించాడు. వెంటనే అతన్ని లోపలికి తీసుకొచ్చి తమ దుస్తులు ఇచ్చి, ఆకలితో ఉన్న అతనికి తమ వంతు ఆహారాన్ని ఇచ్చారు ఆ ముగ్గురు. ఆ తర్వాత ఆ పిల్లాడికి సహాయం చేసిన ఆనందంతో వారు చక్కగా నిద్రపోయారు. అర్ధరాత్రి అలికిడికి లేచిన వాళ్లందరికీ బాలయేసు ప్రత్యక్షమయ్యాడు. 'మీ దాన గుణం చాలా గొప్పది. అది నాకు చాలా నచ్చింది. అని చెప్పిన ఆయన ఒక ఎండు కొమ్మను నేలలో నాటాడు. అది వెంటనే పచ్చగా మారి, పెద్ద చెట్టుగా ఎదిగింది. బంగారు చెట్టుగా మారిపోయింది. తమ గురించి ఏమాత్రం ఆలోచించకుండా ఆకలితో ఉన్న బాలుడికి సహాయం చేసి, పవిత్రమైన మనస్సుతో అక్కున చేర్చుకున్న ఆ కుటుంబ సభ్యులను ప్రభువు ఆశీర్వధించి ఆ బహుమతి అందించడాని భావిస్తారు. ప్రభువు రాకకు చిహ్నంగా ఆ క్రిస్మస్ ట్రీ తమ ఇళ్లలోనూ ఉంచి దాన్ని అలంకరిస్తారు.

మనదేశంలో సరుగుడు చెట్టుకొమ్మను క్రిస్మస్ ట్రీగా వాడేవారు. ఎంత పెద్ద కొమ్మను వాడితే అంతగొప్ప. వాటికి అందమైన కాగితపు రిబ్బన్లు, బెలూన్లు కట్టి, చిన్నచిన్న బల్బులు దండలు, గ్రీటింగ్ కార్డులతోపాటు గిఫ్టులు కూడా ఉంచుతారు. యేసు క్రీస్తు అర్ధరాత్రి సమయంలో పుట్టారన్న సంగతి తెలిసిందే. కాబట్టి కిస్మస్ ప్రతి చర్చిలోను అర్ధరాత్రి లేదా తెల్లవారు జామున ప్రార్థనలు జరుగుతాయి. చర్చిసభ్యుల ఇళ్లకు రాత్రిళ్లు కేరల్స్ (క్రైస్తవ గీతాల బృందం) దర్శించి క్రిస్మస్ గీతాలతో అలరించి వారిచ్చిన కానుకతో చర్చిని అందంగా అలంకరిస్తారు.

– ఖాన్











## మరనాత ఇమ్మానుయేలు మహిమ ప్రార్థన మందిరం ప్రారంభం

**రాజధాని వార్తలు ప్రతినిధి, మాల్కాపురం ( వెలగపూడి) :** నవ్యాంధ్రా రాజధాని మల్కాపురం గ్రామంలో ఇమ్మానుయేలు మహిమ ప్రార్థన మందిరము ప్రారంభమైంది. ఈ మందిర ప్రతిష్టారాధన రె వ. డా.ఎన్ సత్యానందం (ప్రెసిడెంట్ కోరుకొండ), రె వ. జె శామ్యేల్,కిరణ్ ( వైస్ ప్రెసిడెంట్ గుంటూరు), రె వ. డా. పి. ఎం. శాంతిరాజు (సెక్రటరీ భీమవరం), రె వ. ఎస్. అహరోన్ కుమార్ (జాయింట్ సెక్రటరీ, తెనాలి), రె వ. పి. జాన్ దేవదాసు(జాయింట్ సెక్రటరీ, విజయవాడ) జరిపించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది రెవరెండ్ పాస్టర్లు, క్రైస్తవులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పాస్టర్ ఇమ్మానియేలు మాట్లాడుతూ దాతల సహాయంతో కార్యక్రమానికి విచ్చేసిన సుమారు 6000 మందికి భోజన సదుపాయాలు కల్పించారన్నారు. ఈ మందిరంలో ప్రతి ఆదివారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ప్రతి శుక్రవారం ఉపవాస ప్రార్థన ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా ఐక్య సెమీక్రిస్మస్ వేడుకలు

**రాజధాని వార్తలు ప్రతినిధి, మందడం :** సోదరభావం, సమానత్వాన్ని భోధించి లోకంలో శాంతి నెల కొల్పేందుకు పుట్టిన లోక రక్షకుడు ఏసుక్రీస్తు అని తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కత్తెర హెని క్రిస్టీనా అన్నారు. తుళ్లూరు మండల పరిధిలోని మందడం గ్రామంలో జరిగిన ఐక్య సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత హార్వేస్ట్ ఇండియా విద్యా సంస్థల చిన్నారుల దేవుని భక్తి పాటల నృత్యాలు కార్యక్రమానికి హాజరైన విశ్వాసకులను ఆకర్షించాయి. అదేవిధంగా కేఎస్‌కే డిగ్రీ కళాశాల విద్యార్థినుల క్రీస్తు జననం ప్రదర్శనలతో వేడుకలు కనుల పండువగా జరిగాయి. వేడుకలను ఉద్దేశించి దైవ సేవకులు పాస్టర్ ఏలీ, సిస్టర్ రోజ్‌మేరి పరిశుద్ధ దేవుని సందేశాన్ని ప్రజలకు అందించారు.ప్రతి ఒక్కరు తప్పక క్రీస్తు చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని దైవసేవకులు ప్రజలకు క్రిస్మస్ సందేశంగా తెలిపారు.

**శాంతి మార్గంలో పయనించాలి..**

వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన కత్తెర హెని క్రిస్టీనా, సురేష్‌కుమార్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా క్రిస్టీనా మాట్లాడుతూ.. లోక రక్షణార్థమై క్రీస్తు జన్మించాడని, పశువుల పాకలో జన్మించిన ఏసు అందరం సమానం అని ఒకరి పట్ల ఒకరు సోదర భావాన్ని కలిగి ఉండాలని తెలియజేశారన్నారు. అనంతరం సురేష్‌కుమార్ మాట్లాడుతూ పాపుల కొరకు వారి శరణార్థం క్రీస్తు భూలోకానికి వచ్చారని, రెండో రాకడ సమయానికి అందరు తమ స్వభావాలను విడిచి అందరికి మంచి చేసే స్వభావంతో శాంతి గుణాలను కలిగి ఉండాలని, లోకరక్షకునికి క్రీస్తు జన్మించాడని, మతాలకు అతీతంగా అందరు అయన చూపిన శాంతి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. మందడం ఐక్య సెమిక్రిస్మస్ సంఘస్తులు ఆలూరి శ్రీనివాసరావు, కోండేపాటి సతీష్‌చంద్ర, బేతపూడి సుధాకర్, శ్రీను, మల్లిఖార్జునరావు, భాస్కరరావు, ప్రదీప్, వినోద్, ప్రభాకర్, పండు, మండల వైఎస్సార్ సీపీ నాయకులు బత్తుల కిషోర్, కృష్ణరావు, నాయుడు నాగేశ్వరరావు, బుర్రా వెంకటశివారెడ్డి, ఆరేపల్లి జోజి, అక్కల లక్ష్మీనారాయణరెడ్డి, చిన వెంకటేశ్వర్లు, రాంబాబు,జె కిరణ్, రాజు, శానం ఆనంద్, కంచర్ల రాజు, రాజేష్, పి. ఆనంద్, చిన్న, జె.ఆనంద్ పాల్గొన్నారు.






**శ్రీశ్రీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**

**ఏలూరు ప్రతినిధి ,ఎన్. మోహన్ :** శ్రీశ్రీ విద్యాసంస్థల యందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీశ్రీ విద్యాసంస్థల అధినేత యమ్.బి.ఎస్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని మతముల సారాంశం ఒక్కటే అని భగవంతుని ద్వారా జ్ఞానం కలుగుతుందన్నారు. మతములు అన్నీ ఒకటే విద్యార్థులు మతము ద్వారా జ్ఞానమును, మంచి అలవాట్లను మంచి ప్రవర్తన కలిగి ఉండాలని పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉపాధ్యాయినీ అమూల్య రాణి విద్యార్థుల చేత అనేక వేషధారణతో ఏసుప్రభువు, శాంతాక్లాస్ ఇతర దుస్తులతో పిల్లలను ఆకట్టుకున్నారు. విద్యార్థులు అనేక రకములైన భక్తి గీతాలు, సాంకేతాలు,ప్రచనములు బైబిల్ లోని ముఖ్యమైన విశేషాలను చేయించినారు. పబ్లిక్ స్కూల్ ఇన్చార్జ్‌లు బి.పద్మావతి, ఎవిఎన్ మాధురి, తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు సందేశములతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.

---

**సినిమా**

### కొనసాగుతున్న వారసత్వ పరంపర





రాజకీయాల్లో వారసత్వాన్ని ప్రశ్నించే పవన్ కల్యాణ్ సినిమాల్లో మాత్రం దానిపై ప్రశ్నించరు ఎందుకంటే ఆయన కూడా తన అన్ననుంచి వారసత్వంగా వచ్చారు కాబట్టి, ప్రస్తుతం ఆ మెగా ఫ్యామిలీ అంతా సినిమా పరిశ్రమను ఆక్టోపస్‌లా అల్లుకు పోతున్నారు. ఏ ఊరి నుంచైనా ఎవరైనా నటన మీద ఉన్న ఆసక్తితో సినిమాల్లో ప్రవేశించాలన్న వీలు కాని పరిస్థితులు అక్కడ చోటు చేసుకున్నాయి. కేవలం రెండు మూడు ఫ్యామిలీలు అందులో పాతుకుపోగా మెగా ఫ్యామిలీ మొత్తం దానిలోనే ఉన్నారు. మెగాస్టార్ వారి ఇద్దరి తమ్ముళ్లు, వాళ్లబ్బాయి, మేనల్లుడు, తమ్ముడు కొడుకు, కూతురు అది చాలదన్నట్లు ఆయన చిన్నల్లుడు వాళ్లే ప్రొడ్యూసర్లు, యాక్టర్లు తెల్లమొహాలు వేసుకొని చూసేది మాత్రం ప్రేక్షకులు.. ఈ పరిస్థితి మారి సామాన్యుడికి కూడా అవకాశం ఎప్పుడు కలుగుతుందో ప్రజలే ఆలోచించాలి.

చిరంజీవి చిన్నకూతురు శ్రీజ భర్త కల్యాణ్ త్వరలో హీరోగా పరిచయం కాబోతున్నాడు. అందుకోసం ఆయన విశాఖపట్నంలోని సత్యానంద్ వద్ద యాక్టింగ్, డాన్స్‌ల్లో శిక్షణ తీసుకున్నారు. ఈయన వద్దే పవన్‌కల్యాణ్, రవితేజ, మహేష్‌బాబు,ప్రభాస్, వరుణ్‌తేజ్ లు కూడా శిక్షణ తీసుకున్నారు. ఫిల్మ్‌నగర్ వర్గాల ప్రకారం సాయి కొర్రపాటి నిర్మాణ సారథ్యంలో కల్యాణ్ సినిమా ఉంటుందని, హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటిస్తుందని భోగట్టా. అందమైన ప్రేమకథతో తెరకెక్కించే ఈ సినిమా జనవరిలో మంచి రోజు చూసుకొని ప్రారంభిస్తారని తెలుస్తోంది.

---

**క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లి, బాలీవుడ్ హిరోయిన్ అనుష్క శర్మ పెళ్లి అయిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే పెళ్లి విషయంలో అంత గోప్యత పాటించాల్సిన అవసరం ఏముందని క్రికెట్, సినీ అభిమానులు వాపోతున్నారు. దంపతులు పెళ్లిఫొటోలు పోస్టు చేయగానే పెద్దమనస్సుతో అందరూ ఆశీస్సులు, శుభాకాంక్షలు అందిస్తున్నారు.**

# అలా మొదలైంది...

**క్రీడలు**

విరుష్కల ప్రేమ ప్రయాణం ఇద్దరూ కలసి నటించిన ఒక యాడ్‌తో స్నేహంగా మొదలై ప్రేమగా మారింది. అప్పటి నుంచి వీరు తమ బంధాన్ని కొనసాగిస్తున్నారు. పుణేలో జరిగిన ఇండియన్ సూపర్ లీగ్ మ్యాచ్ లో వీరిద్దరి ప్రేమ గురించి అందరికీ తెలిసిపోయింది. అలాగే హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో కూడా విరాట్ అనుష్కల ప్రేమ గురించి అందరూ మాట్లాడుకున్నారు. ఆ మ్యాచ్ చూడడానికి వచ్చిన అనుష్కకు విరాట్ ఓ ఫ్లైయింగ్ కిస్ ఇచ్చాడు అదీ బ్యాట్ ద్వారా దానికి ఆమె ఎంతో సిగ్గుపడిపోయింది. ఆ మ్యాచ్‌లో కొంచెం గ్యాప్ దొరికినా విరాట్ ఆమె వైపు చూస్తూ నవ్వేవాడు. అదేఏడాది, బాంబే వెల్వెట్ సెట్లో కూడా అనుష్కను విరాట్ కలుసుకున్నాడు. వీరిద్దరి ప్రేమ గురించి అంతటా మారుమోగిపోతుంటే వీరు సడన్ గా ఒక్కసారిగా వారి ప్రేమకు బ్రేక్ అయినట్లు నమ్మించారు. అయితే నిజంగా వీళ్ల మధ్య గ్యాప్ వచ్చిందా లేదా అనే విషయం తెలియదు. ఆ మధ్య ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్ లో కూడా ఫాలో అన్ చేసుకున్నారు. అయితే కొద్ది నెలల తర్వాత మళ్లీ ఈ జంట సరదాగా షికార్లు చేస్తూ కనిపించింది. ముంబైలో వోగ్ మెడిసిన్ అవార్డుల ప్రదానం ఫంక్షన్ లో మొదటిసారి రెడ్ కార్పెట్ పై జూలై 21, 2001 వీరిద్దరూ కనువిందు చేశారు. అప్పటి నుంచి వీరిద్దరిపై మీడియా ఫోకస్ కూడా ఎక్కువైపోయింది. ఇంటర్నెట్ లో గాసిప్స్ చక్కర్లు కొట్టడం ఎక్కువైపోయింది. విరాట్ కోహ్లి, అనుష్క శర్మల మధ్య కొన్ని కారణాల వల్ల విభేదాలు వచ్చిన మాట వాస్తవమే. ఒక మెన్స్



మ్యాగజైన్ కోసం అనుష్క సెక్సీ ఫొటో షూట్ చేయడం విరాట్‌కు నచ్చలేదట. అలాగే ఇంకా కొన్ని కారణాల వల్ల ఇద్దరూ బ్రేకప్ తీసుకున్నారు. ఇద్దరూ ఫోన్లో చాలా సేపు వాదించుకున్నారు. జెంటిల్మన్ విరాట్ అనుష్క నుంచి విడిపోయిన తర్వాత కూడా ఆమెను ఎక్కడ ఒక్క మాట అనలేదు. అతనికి ఆమె అంటే పిచ్చి ప్రేమ. క్రికెట్ లో అతని ఆటతీరును సమగ్రంగా చూపకపోవడానికి అనుష్కనే కారణం అని కొందరు అంటే దానికి సరైన సమాధానమే ఇచ్చాడు కోహ్లీ. అనుష్క శర్మ విరాట్ తో పెళ్లికి మొదట అంగీకరించలేదు. తన కెరీర్ పాడవుతుందని కాస్త ఆగి పెళ్లి చేసుకుందామని విరాట్ తో చెప్పింది. దీనికి విరాట్ కూడా కాదనలేకపోయాడు. ఇక వీరిద్దరూ ముంబైలో యువరాజ్ వివాహంలో 'గోరీ నల్ ఇష్క్ మిట్టా సాంగ్'కు డ్యాన్స్ వేసి ఆ మధ్య వార్తల్లో కూడా నిలిచారు. మహిళా దినోత్సవం సందర్భంగా విరాట్ కోహ్లీ తన తల్లి ఫొటోను, అనుష్క శర్మ ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మా అమ్మ తర్వాత నాకు అనుష్క శర్మనే. ఆమె అంటే నాకు చాలా గౌరవం ,ఈ ఇద్దరూ నేను అత్యంత్య ప్రాముఖ్యం ఇచ్చే మహిళలు అంటూ పోస్ట్ చేశాడు. అలాగే ప్రతి మహిళకు మహిళాదినోత్సవం శుభాకాంక్షలు అని పోస్ట్ చేశాడు. విరాట్ కోహ్లి భార్యనైనా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ నైనా ఆర్మీ ఆఫీసర్ కూతురిననే చెప్పుకునేందుకు ఇష్టమంది అనుష్క శర్మ. అనుష్క నాన్న అజయ్ కుమార్ శర్మ ఆర్మీ ఆఫీసర్. ఆమె చదువంతా ఆర్మీ స్కూల్లోనే సాగింది. మొదట్లో జర్నలిస్ట్ అవ్వాలనుకున్నా. ఆ తర్వాత యాక్టింగ్‌ను ఎంచుకున్నా. ఇప్పుడు విరాట్ కోహ్లి భార్యను కూడా, అయినా నేను ఒక ఆర్మీ ఆఫీసర్ కూతురుగా చెప్పుకునేందుకే ఇష్టపడతా అని చెప్పింది నూతన వధువు.

**ఎక్స్ ప్రియులు**


కోహ్లి కంటే ముందు అనుష్క బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్‌ను ప్రేమించిందని, అతడితో డేటింగ్ చేసిందనే వార్తలు అప్పట్లో వినిపించాయి. అదే విధంగా కోహ్లికి కూడా ఇంగ్లండ్‌కు చెందిన మహిళా క్రికెటర్ ప్రపోజ్ చేసింది. ఇపుడు అనుష్క–కోహ్లి పెళ్లి చేసుకున్న నేపథ్యంలో వారు స్పందించారు. మహిళా క్రికెటర్ కోహ్లికి ట్విటర్‌లో బెస్ట్ విషెస్ తెలుపగా, రణవీర్ ఆమె పెళ్లి ఫొటోలకు లైక్ కొట్టారు. వివాహ విందును ఢిల్లీ లో 21న ముంబై లో 26 న జరపానున్నారు.

---

## ఐనవోలు చర్చిలో ద్వితీయవార్షికోత్సవం



**రాజధాని ప్రతినిధి, ఐనవోలు :** నవ్యాంధ్ర రాజధాని ప్రాంతమైన ఐనవోలు గ్రామంలో టౌన్ బాప్టిస్ట్ చర్చ్‌లో ద్వితీయ వార్షికోత్సవం, ఫ్రీ క్రిస్టమస్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులు రెవ.పాస్టర్ గిష్షాన్ హైదరాబాద్, రెవ.పాస్టర్ రవికుమార్, సంఘకాపరి నాగేశ్వరరావు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.




Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com